ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
18 మార్చి
2025





# గుట్టలో పరమశివునికి రుద్రాభిషేకం

## శ్రీవారి ఖజానాకు సోమవారం రూ:- 19,29,241ఆదాయం

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపై వేంచేసి ఉన్న శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారికి సోమవారం మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రతి సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో రుద్ర నమక చమకములతో నిర్వహించే రుద్రాభిషేకానికి భక్తులు అధిక ప్రాధాన్యత ఇచ్చి పాల్గొంటారు ఈ సందర్భంగా శివాలయంలో గంటన్నర పాతశాల రుద్రాభిషేకంలో భక్తుల విశేష సంఖ్యలో పాల్గొని మహాదేవునికి మొక్కలు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా స్వామివారి రుద్రభిషేకంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో మూడున్నర గంటల నుంచి స్వామివారి నిత్య పూజలు మొదలయ్యాయి స్వామివారి కళ్యాణం అభిషేకం సుదర్శన హోమం భక్తులు పాల్గొన్నారు. వివిధ పూజల ద్వారా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రజానాకు రూ:- 19,29,241 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఏపూరి భాస్కర్ రావు తెలిపారు.



శ్రీస్వామి వారి ఆదాయము
రూ:- 19,29,241/
శ్రీ స్వామి వారికి 1640 మందిభక్తులు తలనీలాలు సమర్పించారు.

| | |
|---|---|
| కళ్యాణ కట్ట | 82,000/- |
| ప్రధాన బుకింగ్. | 1,16,550 /- |
| కైంకర్యములు | 1900/- |
| సుప్రభాతం. | 3,800/- |
| బ్రేక్ దర్శనం. | 66,900/- |
| వ్రతాలు | 94,400/- |
| వాహన పూజలు | 5,800/- |
| %ఎుర్రా% దర్శనం | 1,95,000/- |
| ,ప్రచారశాఖ | 10,750/- |
| పాతగుట్ట | 22,200/- |
| కొండపైకి వాహన ప్రవేశం | 2,70,000/- |
| యాదఋషి నిలయం. | 38,534/- |
| సువర్ణ పుష్పార్చన | 50,516/- |
| శివాలయం | 9,900/- |
| శాశ్వత పూజలు. | 17,500/- |
| పుష్కరిణ | 600/- |
| ప్రసాదవిక్రయం | 7,92,130,/- |
| లాకర్స్ | 140/- |
| అన్నదానం | 8,638/- |
| విమాన గోపురం | %చీఅశ్రీశ్రీ /- |
| %లీజెస్ | 56,286/- |
| ఇతరములు | 85,697 /- |

# ఎండిన వరి ఎకరాకు యాభై వేలు పరిహారం చెల్లించాలి

సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)డిమాండ్




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: వ్యవసాయాన్ని నమ్ముకొని వేలకు వేలు పెట్టుబడులు పెట్టి వరి సాగు చేసిన రైతులు సాగు నీరు అందక పోవడంతో వేలాది ఎకరాల వరి పంట ఎండిపోవడంతో గుండెలు బాదుకుంటూ మానసిక వేదనకు గురవుతున్నారని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నదని, ఇప్పటికైనా ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించే విధంగా అధికారులను గ్రామాలకు పంపించి శాస్త్రీయ పద్ధతుల్లో నష్ట పరిహారాన్ని అంచనా వేసి ఎకరాకు యాభై వేల రూపాయలు చెల్లించాలని,లేనట్లయితే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అఖిల భారత రైతు.కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లేపు అడివయ్య, బేజాడి కుమార్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదగిరిగుట్ట మండల కాచారం, సాదువెల్లి గ్రామాలలో ఎండిపోయిన వరి చేలను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా కమిటీ దృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వరి ఎండిపోయిన బాధిత రైతులను, వారి వరి చేల్లను పరిశీలించగా కన్నీళ్లు, పెడ బొబ్బలు తప్ప చేసేదేమీ లేక నిలువునా కుమిలి ఏడుస్తున్నారని,గుండెలు అవిసేల రోదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశానికి అన్నం పెట్టే రైతులు నేడు వేలాది ఎకరాలలో పంటను కోల్పోతే పట్టించుకోకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత కష్టాలకు,ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ప్రజా సంఘాల నాయకులు బర్మ బాబు, వగ్గు మల్లయ్య,సుంచు రాములు, పారెల్లి మల్లయ్య, పారెల్లి చంద్రయ్య, పారెల్లి వెంకటయ్య, వంటేరు రాంరెడ్డి, విజయకుమార్, పారెల్లి సుధాకర్, పారెల్లి వీణ, మేకల వెంకటేష్, పాకాల నరేష్, , గడ్డం మంకయ్య, చిరబోయిన కొమరయ్య, సంపత్ ,జాలిగం మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యావేత్త కొమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ప్రతిష్టాత్మక “విద్య వైభవ సరస్వతి” అవార్డు ప్రదానం





## విద్యా రంగం మరియు పర్యావరణ పరిరక్షణలో విశిష్ట సేవలకు గౌరవం

హైదరాబాద్, మార్చి 17(రోమింగ్ న్యూస్): విద్యా మరియు పర్యావరణ పరిరక్షణ రంగాలలో గణనీయమైన సేవలు అందించిన డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డికి ప్రతిష్టాత్మక “విద్య వైభవ సరస్వతి” అవార్డు ప్రదానం చేయడం జరిగింది. హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగిన ఘనమైన సన్మాన కార్యక్రమంలో శ్రీ బ్రహ్మశ్రీ వై.వి. శాస్త్రి, బ్రహ్మశ్రీ శ్రీ చాముండేశ్వరి, డా. పగడాల అశోక్ (%ూుూా%), శ్రీ కోట శంకర్ రావు (టీవీ ఆర్టిస్ట్) లాంటి ప్రముఖుల సమక్షంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. డా. గోపాల్ రెడ్డి, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారుగా, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్‌గా సేవలందిస్తున్నారు. అంతేకాక, హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో ఉన్న లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్‌గా ఆయన విశేష సేవలందిస్తున్నారు. విద్య మరియు పర్యావరణ పరిరక్షణలో ఆయన అంకితభావం తెలంగాణకాకుండా దేశవ్యాప్తంగా గౌరవాన్ని అందించాయి.

### తెలంగాణలో విద్యా రంగానికి కొత్త రూపం

డా. గోపాల్ రెడ్డి’ నాయకత్వంలో లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ విద్యా రంగంలో అగ్రగామిగా నిలిచాయి. అభ్యాసకులకు నూతనమైన బోధనా పద్ధతులను అందించడంతో పాటు, సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఆధునిక విద్యా విధానాలను సంప్రదాయ విలువలతో సమన్వయం చేస్తూ, విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత, జీవిత నైపుణ్యాలను పెంపొందించేలా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, విద్యార్థులను భవిష్యత్‌లో ఉన్న సవాళ్లను ఎదుర్కొనేలా సన్నద్ధం చేస్తున్నారు.

### పర్యావరణ పరిరక్షణలో మార్గదర్శకుడు

విద్యా రంగంలో మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో కూడా డా. గోపాల్ రెడ్డి ప్రత్యేకమైన కృషి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్‌గా, పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. డా. గోపాల్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ముఖ్యమైన పర్యావరణ కార్యక్రమాలు:

- పట్టణాలు మరియు గ్రామాల్లో పెద్ద ఎత్తున వృక్షారోపణ కార్యక్రమాలు.
- పర్యావరణ దినోత్సవాలు, వ్యర్థాల నిర్వహణ మరియు కాలుష్య నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు.
- పాఠశాల స్థాయిలో పర్యావరణ పరిరక్షణ పాఠ్యాంశాలను ప్రవేశపెట్టి, విద్యార్థుల్లో పర్యావరణ పట్ల అవగాహన కల్పించడం.

### విశేష సేవలకు గౌరవ ప్రదానం

“విద్య వైభవ సరస్వతి” అవార్డు డా. గోపాల్ రెడ్డి గారి విద్యా మరియు పర్యావరణ పరిరక్షణ రంగాలలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా అందించబడింది. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, పర్యావరణ శ్రేణులు, సమాజ ప్రముఖులు పాల్గొని డా. గోపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. అవార్డు స్వీకరణ సందర్భంగా డా. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ గౌరవం నాకు ఎంతో ప్రేరణను అందిస్తోంది. భవిష్యత్ తరాలకు విద్య మరియు పర్యావరణ పరిరక్షణ పరంగా మరింత సేవ చేయాలని నా సంకల్పం. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి, భవిష్యత్ తరాలకు శుభకరమైన భూమిని అందించాలి” అని అన్నారు.

### భవిష్యత్ తరాలకు ప్రేరణ

డా. గోపాల్ రెడ్డి’ జీవితం, విద్య మరియు పర్యావరణ పరిరక్షణలో ఆయన కృషి భవిష్యత్ తరాలకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది. విద్యా పురోగతికి, పర్యావరణ పరిరక్షణకు సమతుల్యత కల్పించడం ద్వారా సమాజానికి గొప్ప సేవ చేస్తున్నారు. తెలంగాణ మరియు దేశానికి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే ఈ మార్గంలో డా. గోపాల్ రెడ్డి చేసిన కృషి, భవిష్యత్ తరాలకు ఓ మార్గదర్శకంగా నిలుస్తుందని హరిహర కళాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ప్రశంసించారు.

# రేవంత్ రెడ్డి ... వైశ్యుల తో పెట్టుకోకు

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మారిస్తే సహించేది లేదు

ఆర్యవైశ్య నాయకుల హెచ్చరిక



జనగామ, మార్చ్ 17: (రోమింగ్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వానికి కొంతమంది పెద్దలు తప్పుడు సలహాలు ఇస్తున్నారని ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆర్యవైశ్య నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మారుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటున్న విధానం సరి కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు డిమాండ్ చేస్తున్నారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడలకు పోతున్నాడని ఆర్యవైశ్యుల ముఖ్యంగా వైశ్య యువత ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఏకపక్ష ధోరణిలో వ్యవహరించడం సమంజసం కాదని, ఆయన విజ్ఞతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాష్ట్ర వైశ్య ప్రముఖులుగా చెప్పుకునే పెద్దలంతా మౌనం వీడాలని వైశ్య జాతి ఆత్మాభిమానానికి భంగం కలవకుండా వెంటనే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ఖండిస్తూ కార్యాచరణకు పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు జనగామ జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య నాయకులు సోమవారం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మారిస్తే ఊరుకునే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు.

జనగామ పట్టణ ఆర్యవైశ్య సంఘంమం స్థానిక ఆవోప భవనంలో పట్టణ అధ్యక్షుడు ఆరుగుల శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తొలి అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త రాష్ట్ర నాయకులు పజ్జూరి గోపయ్య లు పాల్గొని ప్రసంగించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు భరించలేక తెలుగువారి కోసం ఒక రాష్ట్రం ఉండాలని 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించి రాష్ట్రం సాధించిన గొప్ప వ్యక్తి అమరజీవి అని రాష్ట్ర ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు చేసి పేరు పెట్టడం సమంజసం కాదని ప్రతాపరెడ్డి పేరు పెట్టదలుచుకుంటే వేరే వాటికి పెట్టాలని ఇతర వర్గాల పేరు మార్చే ధైర్యం రాష్ట్రప్రభుత్వం చేస్తుందా? ఆర్యవైశ్యులు అంటే అంత చిన్న చూపా? అంటూ వారు ఆగ్రహంగా ప్రశ్నించారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరు పొట్టి శ్రీరాములు పేరు మార్చినట్టు అయితే ఆర్యవైశ్యులను అవమానపరిచినట్టే అవుతుందని, ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీకి వైశ్యులంతా రాజీనామా చేసి ఆందోళన బాట పడతారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ఆర్యవైశ్యులు ఎవరు ఓటు వేయరని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, శర్విరాల ఉపేందర్, బెలిదే శ్రీధర్, బుస్స లింగం, గోడిశాల శివరామకృష్ణ కందుకూరి నాగరాజు, అయిత శ్రీధర్, ఎర్రం ప్రసాద్, అయిత శ్రీకాంత్, కూరా కిరణ్, విజయ్ కుమార్, కొల్లూరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# యస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి : ఎమ్మార్పియస్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే తెలంగాణ రాష్ట్రం లో ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు యాదగిరిగుట్ట మండల తహాసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం లో మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ నాయకులు మాట్లాడుతూ యస్సీ వర్గీకరణ చట్టం అమలు లేకుండా ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం ద్వారా ఎస్సి లలోని మాదిగల కు, ఉపకులాలకు తీవ్రమైన అన్యాయం జరిగుతుందని ప్రభుత్వం వర్గీకరణ చట్టం అమలులోకి తీసుకు వచ్చిన అనంతరం మాత్రమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరడం జరిగింది. వర్గీకరణ సంపూర్ణ మైన అమలు కోసం ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ




కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకుడు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గోపి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వద్దిగళ్ల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సుంచు సిద్దు మాదిగ ఆకారపు శ్రీశైలం మాదిగ, గోపి కృష్ణ స్వామి మాదిగ, గోపి కరుణాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో బీజేపీ బిక్షాటన

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలో అధ్వాన్నంగా మారిన రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం యాదగిరిగుట్టలో స్థానిక ప్రజలతో కలిసి బీజేపీ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు బిక్షాటన చేశారు. పట్టణంలోని పద్మశాలి సత్రం నుండి యాదగిరిపల్లి వరకు జోలె పట్టి బిక్షాటన చేపట్టారు. యాదగిరిపల్లి చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం బిక్షాటన ద్వారా సమకూరిన నగదును మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డికి అందజేశారు. ఆ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట ప్రధాన రహదారి నుండి పాతగుట్టకు వెళ్లే రోడ్డు, గాంధీ విగ్రహం మీదుగా యాదగిరిపల్లి వరకు ఉన్న బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించడం లేదన్నారు. ధ్వంసమైన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేసే బదులు మట్టితో గుంతలు పూడ్చడంతో.. వాహనాలు వెళ్లినప్పుడు విపరీతంగా దుమ్ము లేచి రోడ్లకు ఇరువైపులా ఇండ్లలో ఉన్న ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుండి టాక్సులు ముక్కుపిండి వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు, ప్రజల సమస్యలను మాత్రం గాలికొదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లకు మరమ్మత్తులు, ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించకపోతే ఇకపై టాక్సులు చెల్లించబోమని హెచ్చరించారు. ఇకనైనా అధికారులు తమ వైఖరిని మార్చుకుని పాడైపోయిన రోడ్లకు రిపేర్లు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, భానుచందర్, పట్టణ కార్యదర్శి ప్రభాకర్, బీజేవైఎం అధ్యక్షుడు బుచ్చిబాబు, మాజీ టౌన్ అధ్యక్షుడు శ్యాంసుందర్, సీనియర్ నాయకుడు రంగ సత్యం, పలువురు నాయకులు ఉన్నారు.



